

హైదరాబాద్ వార్త

## రవీంద్రభారతిలో చిన్నారుల మాతృదేవోభవ చిత్రకళా ప్రదర్శన

రవీంద్రభారతి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, పికాసో ద స్కూల్ ఆఫ్ ఆర్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రవీ oద్రభారతి ప్రధాన మందిర ఫోయెబ్‌లో పికాసోలో శిక్షణ పొందిన చిన్నారి విద్యార్థులు తమ కళాప్రదర్శన, ప్రతిభను చాటిచెప్పే విధంగా మాతృ దేవోభవ శీర్షికన చిత్రకళా ప్రదర్శనను మే 8న ప్రారంభమై 11వ తేదీ వరకు ఉదయం 11 నుండి రాత్రి 7గంటలకు వరకు ఔత్సాహిక సందర్శకుల దర్శనార్థం తెరచి ఉంటుం దని సంస్థ డైరెక్టర్ భైరు రమేష్ తెలిపారు. ఇందుకు సంబం ధించిన పోస్టర్‌ను మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణచే ఆవిష్కరింపజేశారు. ఈ చిత్రకళా ప్రదర్శనకు అధిక సంఖ్యలో చిన్నారులు, విద్యార్థులు, చిత్రకళ ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి దర్శించి చిన్నారులను ఆశీర్వదించి ప్రోత్సహించాలని రమేష్ కోరారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన బండ్లగూడ మేయర్



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని 7వ వార్డులో భూగర్భ డ్రైనేజి పనులు పరిశీలిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని 7.వ,వార్డులో జరుగుతున్న భూగర్భ డ్రైనేజి పనులు మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ మంగళ వారం పరిశీలించారు. స్థానిక కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్, డిఇ యాదయ్యలతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు మౌళిక వసతులు కల్పించేందుకు కార్పోరేషన్ నుంచి కోట్లాది రూపాయలు ఖరునచ పెడుతు న్నామన్నారు. భూగర్భ డ్రైనేజిలు, సిసి రోడ్లు, మంచినీటి పైప్‌లైన్‌లు, వీధి దీపాలు, పార్కులు, స్మశాన వాటికలు వంటి వాటి కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపిస్తున్నామని, అక్కడక్కడ మిగిలిపోయిన వాటిని సైతం వెంటనే పూర్తి చేసి తీరుతామన్నారు. కార్పోరేషన్‌లో అధికారులు, పాలకవర్గ సభ్యుల సహకారం తోనే బండ్లగూడను వేగంగా అభివృద్ధి పనులు చేయడం సాధ్యపడుతుందని మేయర్ మహేందర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత పాపయ్య యాదవ్, నాయకులు సుమన్‌గౌడ్, వినయ్‌గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్నివర్గాల అభివృద్ధి

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి**



ఇందిరమ్మకాలనీవాసులకు మెనిఫెస్టోను అందజేస్తున్న నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : హాథ్‌సేహాథ్ జోడో యాత్రలో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ బహాదూర్‌పల్లి ఇందిరమ్మకాలనీ, 60గజాల కాలనీలో మాజీ వార్డుస భ్యులు పరుశురామ్‌గౌడ్, ధర్మారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహిం చిన యాత్రలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సా రెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిత్యావసరాల సరుకుల ధరలను అదుపులోకి తీసుకువస్తామ న్నారు. అదే విధంగా గ్యాస్ సిలిండర్‌ను కేవలం రూ,500 లకే అందించడంతో పాటు రూ,5లక్షల వరకు ఆరోగ్య భీమా, పేదవారికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ,5లక్షలు సహాయంగా ఇస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధనాల వల్ల పేదప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కిసాన్ అధ్యక్షులు సదానందం, ఏఐసిసి హ్యూమన్‌రైట్స్ రాష్ట్ర యువజన అధ్యక్షులు రాధాక్రిష్ణ, నాయకులు రాజిరెడ్డి, విజయ్‌గౌడ్, చిరంజీవి, సీతారా మ్‌రెడ్డి, సంపత్, జీవన్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలు, కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసిన వ్యక్తి జ్యోతిరావుపూలే

**బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్**



పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ప్రజలు, కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసిన మహనీయుడు మహాత్మజ్యోతిరావు ఫూలే అని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. మహాత్మజ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం మంగళవారం గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతి నగర్‌లో పిల్లలకు నోటు పుస్తకాలు, పండ్లను పంపిణీ చేసే కార్యక్రమం ఫ్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిజెపి ఓబీసీ మోర్చ అధ్యక్షుడు ఎన్.లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ కార్యవర్గసభ్యుడు పూస రాజు, నేతలు శ్రీని వాస్‌యాదవ్, ఎం.ఉమేశ్, జి.శ్రీకాంత్, వివిస్టీ.రాజు, వి.నవీన్‌కు మార్, శివకుమార్, శ్రీనివాస్‌గౌడ్, డి.సత్యం, సత్తిరెడ్డి, ఐ.సురేష్ కుమార్, జీడీ.రాజు, నవీన్ వంజరి, నందుబాయ్, స్కూల్ ప్రిన్సిపాల్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బిజెపి ఓబీసీ మోర్చ కన్వీనర్ ఎం.ఉమేశ్ ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మణ్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు.

## మహిళ ఒంటిపై పెట్రోల్ పోశారు.. పరిస్థితి ఆందోళనకరం

మెహిదీపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : రాజేంద్రనగర్‌లో దారుణం జరిగింది. అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 133.వద్ద మహిళను గుర్తు తెలియని దుండగులు తగులబెట్టారు. మహిళ ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. 50శాతం కాలిన గాయాలతో ఆమె రోడ్డుపై పడి పోయింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు బాధితురాలిని ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన భర్తే తగులబెట్టాడని బాధితురాలు చెబుతుంది. భర్త తగులబెట్టాడా? లేక తానే తగులబెట్టుకుందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా బాధితురాలు అత్తాపూర్‌లో సాయి బాబా దేవాలయం దగ్గర యాచకురాలు శివానిగా పోలీసులు గుర్తించారు. ఆమె మాన సిక పరిస్థితి సరిగ్గా లేదని, ఒక పాప కూడ ఉందని, భర్తకు దూరంగా ఉంటుందని పోలీసులు కనుగొన్నారు. అయితే శివానిని తగులబెట్టింది ఎవరన్న కోణంలో పోలీ సులు దర్యాప్తు చేస్తున్నారు. తన భర్తే తనపై పెట్రోలు పోసి తగుటబెట్టినట్లు బాధితు రాలు చెబుతోంది. ప్రస్తుతం ఆమె ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

# పెరుగుతున్న కొవిడ్ కేసులు

**అప్రమత్తమైన వైద్యులు ■ గాంధీ ఆస్పత్రిలో సిర్వం సిద్ధం ■ అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు**



మాక్‌డ్రిల్‌లో ఆక్సిజన్ సిలిండర్‌లను పరిశీలిస్తున్న డాక్టర్ రాజారావు, వైద్యులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కోవిడ్ కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న కోవిడ్ కేసులతో కలవర పెడుతోంది. గత ఒకటిన్నర సంవత్సరాలుగా పెరగని కోవిడ్ కేసులు గత వారం రోజులుగా విపరీతంగా పెరిగిపోతున్నాయి. మరణాల సంఖ్య కూడా పెరిగిపోతుండడంతో ఆందోళన కలిగిస్తోంది. డబ్ల్యుహెచ్ఒ అంచనాల ప్రకారం ఒమిక్రాన్ ఎక్స్‌బీబీ.1.16 యాక్టివ్‌గా ఉందని, వ్యాప్తి ఎంతో పెరిగే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నాయి.

**అప్రమత్తమైన గాంధీ ఆస్పత్రి..** రాష్ట్ర కోవిడ్ నోడల్ సెంటర్ సికింద్రా బాద్ గాంధి ఆస్పత్రి కరోనా మహామ్మారిని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది. నిమిషానికి రెండువేల లీటర్‌ల ఆక్సిజన్ ఉత్పత్తి చేసే రెండు పీఎం కేర్ ఆక్సిజన్ ప్లాంట్‌లు, దీనికి తోడు సీఎస్ఆర్ ద్వారా పలు సంస్థలు ఏర్పాటు చేసిన 5 ఆక్సిజన్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసి సిద్దంగా ఉన్నాయి. తాజాగా జరిపిన ఏర్పాట్లతో దాదాపు ప్రతిరోజు 7వేల మందికి ఆక్సిజన్ ఆకేసారి అందించగలిగే సామర్థ్యం పెరిగింది. అత్యవరస విభాగం ట్రయాజ్ ఏరియాలో 40 పడకలు అదనంగా ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు గాంధి ఆస్పత్రిలో 1890 పడకలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు 650 ఆక్సిజన్, 650 ఐసీయూ పడకలు ఉన్నాయి. అత్యవసరం కోసం 46 టన్నుల లిక్విడ్, ఆక్సిజన్ సిలిండర్‌లు, 585 వెంటిలేటర్‌లు, 300 పల్స్ ఈక్సి మీటర్‌లు, 150 నెబ్యులైజర్‌లు, 300 మల్టీ ఛానెల్ మానిటర్‌లు, 100 సీప్యాప్ మిసన్‌లు, 200 ఆక్సిజన్ కాన్సంట్రెటర్‌లు, 45 ఈసీజీ ఇతర అత్యాధు నిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

**గాంధీలో మాక్‌డ్రిల్..** గత వారం, పదిరోజులుగా దేశంలో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతుండడంతో గాంధీఆస్పత్రి వర్గాలు సర్వ సన్నద్ధం చేసుకున్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొడానికి సిద్ధ మయ్యారు. అప్రమత్తంగా ఉండాలనే కేంద్రం హెచ్చరికల నేపథ్యం లో ఆస్పత్రి వైద్యులు ఆందోళన చెందకుండా వైద్య సేవలు అందిం చడంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఎలాంటి సత్వర చర్యలు తీసుకోవాలో వైద్యుల, సిబ్బంది చైతన్యం కోసం గాంధీ ఆస్పత్రిలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. కోవిడ్ కేసుల సంఖ్య పెరిగితే చికిత్స అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ రమేష్, సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, వైద్యులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే

**టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీ జి.రఘుమారెడ్డి**



పూలే చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న సిఎండీ రఘుమారెడ్డి, డైరెక్టర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త: ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి అన్నారు. మంగళవారం పూలే జయంతి సందర్భంగా మింట్‌కాంపౌండ్‌లోని కార్పొరేట్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా రఘుమారెడ్డిమాట్లాడుతూ దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా, సమసమాజ స్థాపనకు, మహిళా విద్య కోసం పూలే చేసిన సేవలు చిరస్మ రణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు జె.శ్రీనివాస్‌రెడ్డి, కె.రాములు, జి.పర్వతం, సిహెచ్ మధన్‌మోహన్‌రావు, పి.నర్సింహ్మారావు, ఎస్.స్వామిరెడ్డి, గోపాల్, ఇతర అధికారులు హాజరై నివాళ్లు అర్పించారు.

## ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా లభించడం పట్ల హర్షం





కేక్ కట్‌చేస్తున్న డాక్టర్ డి.సుధాకర్, డాక్టర్ హరిచరణ్

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ఆమ్ ఆద్మీ పార్టీకిజాతీయ స్థాయి హోదా లభించిన సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అంబర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో డాక్టర్ హరిచరణ్ అధ్యక్ష తన కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భం గా పార్టీ కన్వీనర్ చరణ్ మాట్లాడుతూ పార్టీకి జాతీయ హోదా లభించడం గర్వించదగ్గ విష యమన్నారు. పది సంవత్సరాల క్రితం నలుగు రు సభ్యులతో ప్రారంభమైన ఈ పార్టీ రెండు రాష్ట్రాలలో అధికారం చేపట్టి కొన్ని రాష్ట్రాలలో కీలకపాత్ర పోషిస్తున్నదని చెప్పారు. పార్టీ కోర్ కమిటి సభ్యులు బుర్రా రాములుగౌడ్, పాండురంగం, అబ్దుల్ ముక్తదీర్, మహమ్మద్ మాజీద్ పరీక్షన్‌రాజు, రాకేష్‌సింగ్ పాల్గొన్నారు.

# అంబర్‌పేట బిఆర్ఎస్‌లో తారస్థాయికి వర్గపోరు

**ఎమ్మెల్యే వర్సెస్ కార్పొరేటర్ భర్త రోడ్డుపైనే రచ్చ రచ్చ**

**ఎమ్మెల్యే నన్ను కొట్టారు: కార్పొరేటర్ భర్త**

**కొట్టలేదు.. పక్కకు తోసేసిన: ఎమ్మెల్యే**





అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, గోల్నాక కార్పొరేటర్ లావణ్య భర్త శ్రీనివాస్‌గౌడ్‌తో వాగ్వివాదం చేసుకుంటున్న దృశ్యం

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : అంబర్‌పేట టిఆర్ఎస్‌లో విభేదాలు తారాస్థాయికి చేరాయి. మహాత్మా జ్యోతిరావుపూలే సాక్షిగా బిఆర్ఎస్ పార్టీలో విభేదాలు రచ్చకెక్కాయి. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, గోల్నాక కార్పొ రేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌లు రోడ్డు మీదనే ధూషణలకు దిగారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకల సందర్భంగా నేతలు పూలే విగ్రహానికి నివాళులు అర్పించడానికి వెళ్లారు. మొదటగా గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య, ఆమె భర్త దూసరి శ్రీనివాస్‌గౌడ్, కార్యకర్తలతో కలిసి పూలే విగ్రహం వద్దకు వెళ్లారు. విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తిరిగి వస్తున్న కార్పొరేటర్ దంపతులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తారసపడ్డారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే తన భుజంపై కొట్టాడని, పైగా కాళ్లు, చెతులు విరగ్గొడుతా.. అంటూ తీవ్ర పదజాలతో దూషించారని కార్పొరేటర్ లావణ్య భర్త శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో తన భర్తను ఎమ్మెల్యే కొట్టడంతోపాటు నడిరోడ్డుపై బెదిరించారని కార్పొరేటర్ లావణ్య కన్నీటీ పర్యంతమ య్యారు. దీంతో ఆలీకేఫ్ చౌరస్తాలో రోడ్డు మీదనే ఘర్షణ వాతావరణ నెలకొంది.

**ఎమ్మెల్యే నుండి తన భర్తకు ప్రాణహాని ఉంది: దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్**

అంబర్‌పేట ఎమ్మెల్యే నుండి తన భర్తకు ప్రాణహాని ఉం దని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య అన్నారు.పూలే సన్నిధిలోనే తమపై దాడి జరిగిందన్నారు. సంస్కారవం తుడని అక్కడికి వచ్చిన ఎమ్మెల్యేకు నమస్కారం పెడితే సంస్కార హీనుడిగా తమపై దాడి చేశాడని కన్నీటి పర్యం తమయ్యారు. తాను కార్పొరేటర్‌గా ఎన్నికైనప్పటి నుంచి ఎమ్మెల్యే తమపై కక్ష సాధిస్తున్నారని ఆరోపణలు చేశారు. పలు కార్యక్రమాలలో తమను అగౌరవ పరిచి పార్టీ కోసం తాము అన్ని భరిస్తూ వస్తున్నామన్నారు. తమ డివిజన్ పరిధిలో అభివృద్ధి జరగకుండా నిధులు, దళిత బంధు వంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా అడ్డుపడుతు న్నారని వాపోయారు. తమతో ఎవరైనా మంచిగా మాట్లాడితే వారికి ఫోన్‌చేసి పిలిపించుకొని బెదిరిస్తున్నాడని వాపోయారు. తమ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి చర్యలకు పాల్పడడం విచారకరమన్నారు. తాము ప్రజాసేవ చేయాలా. ఆయన కబ్జాలకు సహకరించాలా అంటూ ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యేకు ఆయన గుండాలకు భయపడేదిలేదని, తమపై జరిగిన దాడిని పార్టీ అధిష్టానవర్గం దృష్టికి తీసుకెళ్లుతామని పేర్కొన్నారు.

**కొట్టలేదు..అడ్డుగా వచ్చాడని పక్కకు తోసేసిన: ఎమ్మెల్యే**

కార్పొరేటర్ భర్త దూసరి శ్రీనివాస్‌గౌడ్‌ను తాను కొట్టలేదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆలీకేఫ్ చౌరస్తాలో పూలే జయంతి వేడుకల సందర్భంగా ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, పూలేకు నివాళులర్పించేం దుకు వెళ్తుండగా అక్కడ అడ్డుగా ఉన్న శ్రీనివాస్‌గౌడ్‌ను భుజం తట్టి మర్యాదగా పక్కకు తోసేశానని పేర్కొన్నారు. గోల్నాకలో ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కార్పొరేటర్ భర్త గ్రూపు రాజకీయాలు చేస్తున్నాడని, ఇటీవల గోల్నాకలో నిర్వహించిన బిఆర్ఎస్ ఆత్మీయ సమావేశానికి రావాల ని పలుమార్లు ఆహ్వానించినా.. రాకపోవడమే కాకుండా పైగా తనకు చెప్పకుండా సమావేశాలు ఎలా పెడుతారంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండాల్సిన కార్పొరేటర్ ప్రజలకు అందుబాటులో ఉండదని, కనీసం తన ఫోన్ నెంబర్ కూడా తనతోపాటు స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలకు, స్థానిక ప్రజలకు ఎవ్వరికి తెలియదని,ఏదైన సమాచారం ఉంటే భర్తకు ఫోన్ చేయాల్సి వస్తుందని, పైగా ఆయన కూడా ఫోన్ లేపడని అన్నారు. అంతా ఆమె భర్త పెత్తనం కొనసాగుతోందన్నారు. ప్రతి దానికి దుష్ప్రచారం చేస్తూ, పార్టీ ప్రతిష్టను దిగజారుస్తున్నాడని అన్నారు. డివిజన్‌లో ఏ సమస్య పట్టించుకోరని, ప్రజలకు సర్దిచెప్పుతూ అన్ని సమస్యలను తామే పరిష్కరిస్తూ ముందుకు వెళ్తుతున్నామన్నారు. డివిజన్‌లోని పార్టీ నాయకులు కూడా తీవ్ర అసహనంతో ఉంటే తానే వారికి నచ్చచెప్పి కలుపుకని పోవాలని సూచించడం జరుగుతున్నాదన్నారు. అతని భుజం తట్టి పక్కకు జరపడం దాడి చేసినట్లా? నాకు అతనిపై దాడి చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. అతడు కావాలని తనపై దుష్ప్రచారం చేసినా జరిగేదేమిలేదన్నారు.

**కార్పొరేటర్‌కు క్షమాపణ చెప్పాలి: మాజీ కార్పొరేటర్లు**

గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య ఆమె భర్త శ్రీనివాస్ గౌడ్‌పై దాడికి పాల్పడడం పట్ల మాజీ కార్పొరేటర్లు, పలువురు సీనియర్ నాయకులు తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ వెంటనే కార్పొరేటర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం అంబర్‌పేట చెనంబర్‌లోని అంబర్‌పేట పూర్వ బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి నివాసంలో సుధాకర్‌రెడ్డితోపాటు మాజీ కార్పొరేటర్లు కె.పద్మావతి డిపిరెడ్డి, పులి జగన్, పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, ఎక్కాల కన్నా, తోలుపునూరి కృష్ణగౌడ్, నాగేష్‌గౌడ్, చందర్‌చారి, జనార్ధన్, రాహుల్ తదితరులు పాల్గొని మాట్లాడారు. సీనియర్ నేతలను, మాజీ కార్పొరేటర్లను పట్టించుకోకుండా కొందరు భజనప రులతో ఏకపక్షంగా, ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తు న్నారు, సిఎం కెసిఆర్ పార్టీ సీనియర్లను ఆహ్వానించి ఆత్మీయ సమ్మేళనం చేయాలని ఆదేశిస్తే ఆయన మాత్రం భజన పరులతో అవకాశవాద సమ్మేళనం నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఆయన అంబర్‌పేట ఎమ్మెల్యే కాకముందు అంబర్‌పేట సెగ్మెంట్లో ఐదు డివిజన్లలో ఐదు స్థానాల్లో టిఆర్ఎస్ కార్పొరేటర్లు గెలిచారని, ఆయన ఎమ్మెల్యే అయ్యాక పార్టీ రెండు స్థానాలకు పరిమితం అయ్యారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ అంబర్‌పేటలో బిజెపికి 48వేల మెజార్టీ వచ్చిందన్నారు. పార్టీ అధిష్టానవర్గం అనుమతితో పార్టీని శక్తివంతంగా తీర్చిదిద్దేం దుకు త్వరలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని, దీనికి తాము ఎమ్మెల్యేను కూడా ఆహ్వానిస్తామని చెప్పారు.

## మణికొండలో చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం



మణికొండలో చలివేంద్రంను ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి

నార్సింగి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మణికొండ చౌరస్తాలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ట్రాఫిక్ పోలీసులు, ప్రయా ణీకులకు ఆయన చల్లటి తాగునీటిని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికమైందని, పగటి ఉష్ణోగ్రత 40.డిగ్రీలు దాటిందని తెలిపారు. ప్రజలు తమ పనులను ఉదయం 11.లోపు లేదా మధ్యాహ్నం నాలుగు తరువాత చేసుకోవాలని సూచించారు. బస్టాపులు, ప్రధాన కూడళ్లు, కూరగాయల మార్కెట్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే చాలా ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. మణికొండ బస్టాపు వద్ద నిత్యం వందలాది మంది ప్రయాణీకులు రాకపో కలు సాగిస్తుంటారని, వారి దాహార్తిని తీర్చేందుకు, చల్లటి నీరు వారికి అందించేందుకు ఇక్కడ చలివేం ద్రంను ప్రారంభించామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీరప్ప పాల్గొన్నారు.

## 15న కందాళ శోభారాని యాది సభ

సైఫాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: పీడిత ప్రజల గొంతుక, కాకతీయ యూనివర్సిటి ప్రొఫెసర్ డా.కందాళ శోభారాని యాది సభ ఈ నెల 15న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఉద్యమ మిత్రులు తెలిపారు. మంగళవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమ మిత్రులు కోలా జనార్ధన్, కె.రాజేంద్రప్రసాద్ తదితరులు ఈ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభలో ప్రొఫెసర్ జి.హరగోపాల్, ప్రొఫెసర్ తాటికొండ రమేష్, ప్రముఖ సంపా దకులు కె.శ్రీనివాస్, సినీయర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, ఎన్.వేణుగోపాల్ పాల్గొంటారన్నారు.

# పూలే పరిశోధనలకు ప్రభుత్వ సహకారం

**బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం**



జ్యోతిబాపూలే పూలే పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, విసి ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఓ.యూలో మహాత్మా జ్యోతిబాపూలే పరిశోధనా సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం,వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ పూలే పరిశోధనా కేంద్రం కోసం బీసీ సంక్షేమ శాఖ నుంచి రూ.5 లక్షలు అందజేయనున్నట్లు చెప్పారు. పూలేపై పరిశో ధనలకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. సామాజిక న్యాయం కోసం పూలే ఎంతో కృషి చేశారని ఆయన స్ఫూర్తితో విధ్యార్థులు ముందుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఓ.యూ వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పూలేపై పరిశోధనలను ప్రోత్సహించడమే కాకుండా విశ్వవిద్యాలయాల ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా పూలే సెంటర్‌కు నూతనంగా నియమితులైన డైరెక్టర్ ప్రొ.చలమల వెంకటేశ్వర్లును వైస్ చాన్సలర్, ఐఏఎస్ బుర్రా వెంకటేశం అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మినారాయణ, యూజీసీ ఎఫైర్స్ డీన్. జి.మల్లేశం, ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.మంగునాయక్, మైనార్టీ సెల్ డైరెక్టర్ సయదా అజీమ్ ఉన్నీసా, అంబేద్కర్ పరిశోధనా సెంటర్ డైరెక్టర్ ప్రొ. కొండా నాగేశ్వర్‌రావు, ప్రొ.చింత గణేష్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ వెంకటేశం, డా. సిహెచ్.శ్రీనివాస్, చీఫ్ వార్డెన్ కొర్రెముల శ్రీను, ప్రొ.లావణ్య, ప్రొ.స్వాతితో పాటు పలువురు పాల్గొన్నారు.

# సచివాలయానికి అంబేద్కర్ పేరును నామకరణం చేసిన ఘనత కెసిఆర్‌దే

**మంత్రి కెటిఆర్**

**ఈ నెల 21న కృతజ్ఞత సభకు కేటిఆర్‌ను ఆహ్వానించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ముల నరేందర్**



కృతజ్ఞత సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు కెటిఆర్, సత్యవతి రాథోడ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : భారత దేశ చరిత్రలోనే ఒక రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణం చేసిన ఘనత తెలంగాణ సీఎం కెసిఆర్‌కే దక్కుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరును నామకరణం చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞత సభను ఈ నెల 21వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బాబు జగ్జీవన్‌రామ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొమ్ముల నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మంగళవారం టిఆర్ఎస్ భవన్‌లో కెటిఆర్‌ను కలిసి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. కృతజ్ఞత సభను నిర్వహిస్తున్న కొమ్ముల నరేందర్‌ను ఈ సందర్భంగా కెటిఆర్ అభినందించారు. అనంతరం కెటిఆర్, గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్, కౌన్సిల్‌లో ప్రభుత్వ విప్ భానుప్రకాష్, ఎమ్మెల్సీ టి.రవీందర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ముల నరేందర్, మహేందర్‌లతో కలిసి కెసిఆర్‌కు కృతజ్ఞత సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దళితుల సంక్షేమం కోసం సీఎం కెసిఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని, నెక్లెస్ రోడ్డులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరును ముఖ్యమంత్రి కెసిఆర్ నామకరణం చేయడం దేశ చరిత్రలోనే ప్రప్రథమమన్నారు. అందుకు కృతజ్ఞతగా ఈ నెల 21న రవీంద్రభారతిలో కెసిఆర్‌కు కృతజ్ఞత సభను ఏర్పాటు చేస్తున్న కొమ్ముల నరేందర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. కొమ్ముల నరేందర్ మాట్లాడుతూ దళిత బహుజనుల ఆశాజ్యోతి, రాజ్యాంగ సృష్టికర్త బి.ఆర్. అంబేద్కర్ పేరును దేశ చరిత్రలో నిలిచిపోయేలాగా కెసిఆర్ చేస్తున్న కృషికి కృతజ్ఞత సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో పెండింగు పనులు పూర్తి చేయాలి

**మర్రి రాజశేఖర్ రెడ్డి**



కంటోన్మెంట్ బోర్డు సిఈఓకు వినతిపత్రం అందజేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరుతూ మంగళవారం కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. బోర్డు పరిధిలో ఎమ్మెల్యే నిధులతో మంజూరైన అభివృద్ధి పనులను త్వరత గతిన పూర్తి చేయాలన్నారు. మంచినీటి సరఫరా సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బస్తీ దావఖానల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిధులు మంజూరైయ్యాయని ఆ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, ప్రభాకర్, నళిని కిరణ్, భాగ్యశ్రీ, బిఆర్ఎస్ నేతలు పెద్దాల నర్సింహ్మా, ముప్పిడి మధుకర్‌లు పాల్గొన్నారు.

**మర్రి రాజశేఖర్ రెడ్డిని అభినందించిన తెలుకుంట సతీష్‌గుప్త**

కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిగా మర్రి రాజశేఖర్‌రెడ్డిని నియమించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ 5వ వార్డు వాసవి కాలనీ మాజీ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త తెలుకుంట సతీష్‌గుప్త మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## ఈ నెల 16 నుంచి వేసవి శిక్షణ శిబిరాలు



కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌ను చదును చేయిస్తున్న జంపనప్రతాప్

అడ్డగుట్ట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి బోయిన్‌పల్లి క్రీడా మైదానంలో వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లి క్రీడా మైదానాన్ని జేసిబితో ఆయా క్రీడలకు సంబంధించిన గ్రౌండ్‌ల మరమ్మత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో జంపన మాట్లాడుతూ పిల్లలకు క్రీడల్లో ప్రతిభకనబర్చేందుకు వేసవి శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు సుధీర్, ప్రభుకుమార్ గౌడ్, షిరాజ్, గణేష్, సాయిబాబా యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య వేధితక సంఘం నాయకులు యనమల శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ హారిక, బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్, ఓం ప్రకాశ్ యాదవ్, అరుణ్ యాదవ్, రమేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పూలే ప్రజల గుండెల్లో ఎల్లప్పుడు నిలిచి ఉంటారు

**సత్యంశ్రీరంగం**



జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : మహాత్మ జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకల సందర్భంగా తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నరసింగ రావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తేళ్ళ హరికృష్ణ అధ్యక్షతన కూకట్‌పల్లి, మూసాపేట, అంజయ్యనగర్ చౌరస్తాలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమీన వర్గాల దీనజన బాంధవుడు, సమసమాజ నిర్మాయణ కృషీవలుడు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రధాత ఈ దేశంలో మనుషులంతా అన్ని రంగాలలో సమానతవ ంతో జీవించాలని, ఆదిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధరాపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త జ్యోతిరావుపూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, క్రిష్ణారాజ్‌పుత్, నర్సింహాయాదవ్, సురేష్, శేఖర్‌గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## గోషామహాల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం



జాంబాగ్ డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ నాయకులు దాసోజ్‌శ్రావణ్,నందకిషోర్‌వ్యాస్‌లను గజమాలతో సన్మానం చేస్తున్న ఎం,ఆనంద్‌కుమార్‌గౌడ్

గోషామహాల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: గోషామహాల్ నియోజక వర్గంలో రాజాసింగ్‌ను రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి, నియోజక వర్గంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని నగర బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ దాసోజ్‌శ్రావన్ అన్నారు. జాంబాగ్ డివిజన్‌లోబిఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసి సమావే శంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని,చేపట్టని అభివృద్ధి, సంక్షేమ పథకాలను కెసిఆర్ చేపట్టారని పేర్కొన్నారు. గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్(బిలాల్) మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి దక్కే విధంగా నాయకులు,కార్యకర్తలు చూడాలన్నారు. తనకు ఇన్‌చార్జ్‌గా నియమించిన ముఖ్య మంత్రి కెసిఆర్, కెటిఆర్‌లకు ప్రత్యేక కృతజ్ఞులు తెలిపారు. ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కె.శ్రీనివాస్ యాదవ్, ఆర్వీమహేందర్‌కుమార్,పి.సంతోష్‌గుప్త, ఎస్.ధన్ రాజ్,కె.శ్రీనివాస్‌గౌడ్,నరేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



పేట్‌బషీరాబాద్, ఏప్రిల్11 ప్రభాతవార్త: స్థలం వివాదం కారణంగా మన స్తాపానికి గురైన మహిళ అదృశ్యమైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కొంపల్లిలో నివాసం ఉంటున్న లావణ్య, నవీన్ దంపతులకు నవీన్ అన్న అనిల్‌కు స్థలం విషయంలో కొన్ని రోజులుగా వివాదాలు జరుగుతున్నాయి. అయితే మంగళవారం అనిల్ తమ్ముడి భార్య లావణ్యతో గొడవపడుతుండగా తల్లి జయమ్మ(56) కల్పించుకొని గొడవను ఆపే ప్రయత్నం చేయగా అనిల్ తల్లిని దుర్భాషలాడడంతో మనస్తాపం చెంది ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ క్రమంలో కోడలు లావణ్య జయమ్మకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అయిందని తెలియడంతో చుట్టు పక్కల, బంధువుల ఇంటి వద్ద విచారించినా ఫలితం లేకుండా పోయింది.లేదని పేట్‌బషీరాబాద్ పోలీ సులకు కేసు దర్యాప్తు చేపట్టారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
సూపరింటెండింగ్ ఇంజనీరు, సికింద్రాబాద్ జోన్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

సంక్షిప్త టెండరు ప్రకటన నెం.03/SE(M)/Sec-bad Zone/GHMC/2023-24, తేది: 10.04.2023

వ.నెం.1, నిట్ నెం.03/SE(M)/సికింద్రాబాద్ జోన్/GHMC/2023-24, తేది: 10.04.2023, పనుల సంఖ్య: 2 పనులు, అంచనా విలువ (రూ.లక్షలలో): రూ.266.50 లక్షలు, బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది మరియు సమయం: ప్రారంభ తేది మరియు సమయం: 11.04.2023న మ.1.00 గం.ల, చివరి తేది మరియు సమయం: 15.04.2023న మ.1.00 గం.లు, అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నెం. SE, సికింద్రాబాద్, GHMC, 9491642490. తదుపరి వివరములను https://www.tender.telangana.gov.in పై చూడవచ్చును. సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, సికింద్రాబాద్ జోన్, GHMC

DIPR.No.157-PP/CL/Advt/1/2023-24, తేది: 11.04.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము, Div-14,GHMC, 5వ అంతస్తు, ఆబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, హైదరాబాద్

నోటిఫికేషను

నెం.01/EE/C14/GHMC/KZ/2023-24, తేది: 10.04.2023. "GHMC, ఖైరతాబాద్ జోన్, గోషామహల్ డివిజన్, సర్కిల్ నెం.14, యందలి గోషామహల్ శాసనసభ నియోజకవర్గ కమ్యూనిటీ హాల్‌ల యందు యువత ప్రాక్టీసు కొరకు జిమ్/వెయిట్ లిఫ్టింగ్ పరికరాల సరఫరా" కొరకు సీల్డు కొటేషన్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు నోటిఫికేషను/బిడ్ వీలుపు తేది: 11.04.2023న ఉ.11.00 గం.లు, బిడ్ దాఖలుకు చివరి తేది మరియు సమయం: 20.04.2023న ఉ.11.00 గం.లు, ప్రీక్వాలిఫికేషను మరియు సాంకేతిక బిడ్ తెరుచుట: 20.04.2023న ఉ.11.30 గం.లు. కావున, అర్హత గల ఏజెన్సీలు తమ కొటేషన్లను పై సమయానికి అవసరమైన అన్ని వివరాలతో సమర్పించగలరు.

DIPR.No.163-PP/CL/Advt/1/2023-24, తేది: 11.04.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-14, GHMC

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
టెండరు ప్రకటన

వ.నెం.1, నిట్ నెం.02/EE/Div-15/సికింద్రాబాద్ జోన్/GHMC/2023-24, తేది: 10.04.2023, పని పేరు: GHMC రవాణా విభాగము-GHMC ఆర్థిక సంవత్సరం 2023-24 యందు వివిధ రకముల భారీ మోటారు వాహనములు (HMV) మరియు తేలికపాటి మోటారు వాహనములు (LMV) లకు ట్యూబులు మరియు ఫ్లాపులతోసహా టైర్ల సరఫరా, అంచనా విలువ: 55.82 లక్షలు, బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ తేదీ/చివరి తేదీ మరియు సమయం: 11.04.2023న మ.12.00 గం.లు, చివరి తేది: 20.04.2023న మ.12.00 గం.లు, బిడ్ తెరుచుట: 20.04.2023న మ.12.15 గం.లు, సంబంధిత అధికారి పేరు, చిరునామా, సెల్ నెం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, Divn-15, GHMC. 9704456422. తదుపరి వివరములను www.tender.telangana.gov.in పై చూడవచ్చును.

DIPR.No.171-PP/CL/Advt/1/2023-24, తేది: 11.04.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్ నెం.15, GHMC

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
డిప్యూటీ డైరెక్టర్ (Vet),చార్మినార్ జోన్,

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

నిట్ నెం.01/DD(Vet)/GHMC/2023-24, తేది: 11.04.2023, పని పేరు: చార్మినార్ జోన్, వెటర్నరీ విభాగము యందు 2023-24 సంగలో చనిపోయిన జంతు కళేబరాల సేకరణ మరియు సరైన విధంగా పూడ్చివేయుట. అంచనా విలువ: రూ.25,87,715.00, బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ/ముగింపు తేది మరియు సమయం: 12.04.2023న సా.4.00 గం.ల నుండి 16.04.2023న సా.5.00 గం.ల వరకు. అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నెం: డిప్యూటీ డైరెక్టరు, వెటర్నరీ విభాగము, జోనల్ కమిషనరు వారి కార్యాలయం, పూల్‌బాగ్, చార్మినార్ జోన్, GHMC, సెల్ నెం.9989930397. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం https://www.tender.telangana.gov.in పై చూడవచ్చును. సం/- డిప్యూటీ డైరెక్టరు (Vet), చార్మినార్ జోన్, GHMC

DIPR.No.219-PP/CL/Advt/1/2023-24, తేది: 11.04.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
EE, డివిజన్-29, సికింద్రాబాద్ జోన్, GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

నిట్ నెం.01/EE-Div.29/SBZ/GHMC/2023-24, తేది: 11.04.2023 ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై ప్రచురింపబడునది 1) సికింద్రాబాద్, GHMC, సర్కిల్-29 యందలి వివిధ వార్డులలో రంజాన్ పండుగ సందర్భంగా తెలుపు రంగు పండాళ్ళు, కార్పెట్లు, కుర్చీలు, ప్రహరీ గోడకు పెయింటింగ్, JCB మరియు ట్రాక్టరు ఏర్పాటు వంటి పనులు-03 నెం.లు, అంచనా మొత్తం/ECV లక్షలలో: 10.15 లక్షలు, బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ తేదీ/చివరి తేదీ మరియు సమయం: 12.04.2023న మ.1.00 గం.ల నుండి 13.04.2023న మ.1.00 గం.లు, అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నెం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-29, GHMC, సికింద్రాబాద్. సెల్ నెం.9963550657. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం @https://www.tender.eprocurement.gov.in పై చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-29, సికింద్రాబాద్, GHMC

DIPR.No.231-PP/CL/Advt/1/2023-24, తేది: 11.04.2023


**గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం**

నిజాంపేట్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి అధినేత డాక్టర్ పువ్వాడ నయన్‌రాజ్ నియోజకవర్గంలోని గ్రామాల జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా పువ్వాడ నయన్‌రాజ్ మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడు ముందుంటామన్నారు. అదే విధంగా గ్రామాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా.చంద్రశేఖర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.ప్రణీత, ఆర్ఎంఒ నవీశ్వర్, గ్రామాల నాయకులు ఉన్నారు.

## రంజాన్ తోఫాల పంపిణీ



తోఫాలను అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ, రాజీవ్‌గృహకల్పలోని ముస్లింలకు మంగళవారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి రంజాన్ తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసంలో ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు రంజాన్ కానుకల రూపంలో దుస్తులు,నిత్యావసరాలు అందజేస్తుందన్నారు. ఈ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు యూసుఫ్, ప్రభాకర్, సలీం, హుస్సేన్, తిరుపతి, విజయ్, శివగౌడ్, కైసర్ పాషా, స్థానిక నాయకులు తదితరులు పాల్గొనన్నారు.

**పాతబస్తీలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి**



కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.పి.క్రాంతి కుమార్ తదితరులు

**చార్మినార్..** పాతబస్తీ లాల్‌దర్వాజలోని చార్మినార్ ప్రభుత్వ బిసి బాలుర కళశాలలో మంగలవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జరిగింది. యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి ఎస్.పి.క్రాంతి కుమార్‌తో పాటు పలువురు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి.నవీన్ కుమార్, బి.వెంకటేష్, మోక్షిత్,హాస్టల్ విద్యార్దులు అభిరామ్, శివ కుమార్,మనోజ్, గణేష్, రాకేష్, లక్ష్మణ్,సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పూలే జయంతి**

చిక్కడపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సభ మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహా, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ముదారపు రాకేశ్‌కుమార్, నేతలు ముఠానరేశ్, ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, గుండు జగదీశ్, పిఎస్.శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, రవిశంకర్ గుప్త, రాజ్‌మోహన్, ముచ్చకుర్తి ప్రభాకర్, గాలి వెంకటేశ్, దేవయ్య, షేక్ జహంగీర్, ఇస్తారివిఠల్, గడ్డమీది శ్రీనివాస్, పి.సుధాకర్, ఎండి.గౌస్, రమా పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యం

**భారతీయ మౌన జాతుల ప్రజా సమితి అధ్యక్షులు ముస్కాల రాంచంద్రమ్**

హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా భారతీయ మౌన జాతుల ప్రజా సమితిని ఏర్పాట్లు చేసినట్లు ఆపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ముస్కాల రాంచంద్రమ్ అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిఎంపిఎస్ పార్టీని ప్రకటించి తమపార్టీ విధి విధానాలను వెల్లడించారు. ఈసందర్భంగా రాంచంద్రమ్ మాట్లాడుతూ మహాత్మజ్యోతిభాపూలే, డా.బిఆర్ అంబేద్కర్, సర్దార్ సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, కొమురం భీం, అబ్దుల్‌కలాం లాంటి మహాయోధుల ఆశయాలకు అనుగుణంగా తమ పార్టీ పనిచేస్తుందన్నారు. కొన్ని వందల ఏండ్లుగా అగ్రకులాల చేతిలో ముక్కలు ముక్కలు విభించి పాలించబడుతున్న ఎస్సీ,ఎస్టీ,బిసిలే మౌనజాతులుగా ఆయన పేర్కొన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ ,బిసిల అభ్యున్నతికి కృషి చేస్తూ వారి సమస్యలపై ఎప్పటికప్పుడూ పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు గగన్‌కుమార్, నర్సింహ్మా, చంద్రశేఖర్‌రెడ్డి, సత్తయ్య, విజయ్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**LOSS OF PASSPORT**

★ I, MOKA SUNITHA W/o. Moka Ganesh R/o. SRT-194, Jawahar Nagar, Ashok Nagar, Hyd. I have Lost my Original Passport bearing No.W7916007. If anyone found please Cont No. 9676419648.

**CHANGE OF NAME**

★ I, MOHAMMED SHAMSUDDIN, R/o. 18-8-220/5/1 RIYASATH NAGAR, PHISAL BANDA INDIRA NAGAR, Hyd, T.S, changed my name as MOHAMMED SHAMSHUDDIN S/o. MOHAMMED ABDUL NABI.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## అంతర్జాతీయ సదస్సులకు ఆహ్వానం



అంతర్జాతీయ సదస్సుకు ప్రొ.రోజారాణి ఎంపిక కావడంతో సన్మానిస్తున్న సహచర అధ్యాపకులు

తార్నాక, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాల జెనిటిక్స్ విభాగం సీనియర్ ప్రొ. రోజా రాణికి అరుదైన ఘనత దక్కింది. మే 2,3 తేదీల్లో లండన్‌లో జరుగనున్న వరల్డ్ కాంగ్రెస్ ఆన్ బ్రెస్ట్ క్యాన్సర్ లో ఎక్స్‌ప్లోరింగ్ న్యూ ఫ్రాంటియర్స్ ఇన్ బ్రెస్ట్ క్యాన్సర్ అండ్ థెరపీస్ అనే అంశంపై ప్రసంగించేదుకు ఆమెకు ఇటీవలే ఆహ్వానం అందింది. దీంతో పాటు ప్రసంగించేందుకు సైతం ఆమె ఆహ్వానాన్ని అందుకున్నారు. ఆమె గతంలో అమెరికా లో పరిశోధనలు కొనసాగించడంతో పాటు అక్కడ ఉద్యోగ భాద్యతలు సైతం నిర్వర్తించారు. ఇటీవలే నేచర్ జనరల్ అనే ప్రతిష్టాత్మక అంతర్జాతీయ జనరల్ ఆమె రూపొందించిన పరి శోధనా పత్రాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అధ్యాపకులు, అధకారులు, విద్యార్థులు అభినందించారు.



పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

**భోలక్‌పూర్‌లో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు**

ధర్నాచౌక్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్‌లో జ్యోతిభాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై జ్యోతిభాపూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



జింఖానా గ్రౌండ్‌లో జరిగిన హస్తకళా ప్రదర్శనలో పాల్గొన్న మోడల్స్

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి.. సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే

**మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు**



జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి శంభీపూర్‌లోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పార్టీశ్రేణులతో కలిసి జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘసంస్కర్త బడుగుబలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అన్నారు. ఆ మహనీయుని ఆశయసాధనకు అనుగుణంగా నేడు తెలంగాణ ప్రభుత్వం పేదల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**గండిమైసమ్మలో..** గండిమైసమ్మ చౌరస్తాలో ఇందారపు ఐలయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మహనీయుని సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నవీన్, మల్లేష్, డా.సిహెచ్.మురళి, అంబేద్కర్‌సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పూలే సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



జ్యోతి రావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



మహాత్మాజ్యోతిరావు పూలే చిత్రపటానికిపూలమాల వేసి నివాళ్లు బిజెపి నాయకులు ప్రకాష్‌రెడ్డి,డి.గోపాల్‌జీ

**మైలార్‌దేవ్‌పల్లి..** మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,గొప్ప సంఘ సంస్కర్త అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ డివిజన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను సమాజంలోని ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని కోరారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మైలార్‌దేవ్‌పల్లి..** రాజేంద్రనగర్ చౌరస్తా, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్ ఎస్‌సి.ఎస్‌టి,బిసి చైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జరిగింది.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు నాయకులు కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలోని అంటరాని తనం,కుల వ్యవవస్థ నిర్మూళన కోసం,అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.ఉత్సవ కమిటి ప్రతినిధులతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మహాత్మాజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు ఆర్పిస్తున్న టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్

**బేగంబజార్..** మహాత్మా జ్యోతిరావుపూల్లే 197 జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూల్లే చిత్రపటానికి తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకులు ప్రకాష్‌రెడ్డి,డి.గోపాల్‌జీలు పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసినమహనీయుడు జ్యోతిరావుపూలే అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కె.శ్రీనివాస్,ఉమాశంకర్,ఎం.కృష్ణ పాల్గొన్నారు.

**బేగంబజార్..** డాక్టర్ మహాత్మా జ్యోతిరావు పూల జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నాంపల్లిలోని టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ మహాత్మాజ్యోతిరావుపూల్లే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసినమహనీయుడు జ్యోతిరావుపూలే అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్,సహాఅధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్,వైధిక్‌శాస్త్రి,ముఖీంఖురేషీ,శ్రీధర్‌నాయుడు,ఎం.ఏ ముజీబ్ వివిధ యూనిట్ల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేసిన బాపునగర్ వాసులు

పేట్‌బషీరాబాద్,ఏప్రిల్11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బాపునగర్ సమస్యలపై మంగళవారం దూదిమెట్ల సోమేష్‌యాదవ్ ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బాపునగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ అధ్యక్షుడు జగదీష్‌గౌడ్,కృష్ణ పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

అందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు Mr. దుద్దు మల్లేష్, తండ్రి దుద్దు శివయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేటు పని, నివాసం: ఇం.నెం.2-45, బహదూర్‌పల్లి గ్రామము, దుండిగల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా- 500043 (ఆధార్ నెం.7522 7293 6575), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ మండలం, బహదూర్‌పల్లి (గ్రా.)లోని సర్వే నెం.123 యందలి ఎ.0.11 గుంటల విస్తీర్ణం గల భూమికి యజమాని మరియు చట్టబద్ధ వారసుడు/కుటుంబ సభ్యుడు/వారసుడిగా ఉన్నారు. ఇట్టి తెలిపిన ఆస్తి లేట్ దుద్దు శివయ్య, తండ్రి దుద్దు ఎల్లయ్య (నా క్లయింట్ యొక్క తండ్రి) పేరిట గలదు. నా క్లయింటు ఆదేశాల మేరకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు పైన తెలిపిన ఆస్తికి చట్టబద్ధ వారసుడు/కుటుంబ సభ్యుడు/వారసుల్లో మరియు షేర్ హోల్డరుగా ఉన్నందున, తెలుపునది ఏమనగా పైన తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఏదేని అమ్మకము/బహుమతి/GPA మొ॥నవి లేదా ఒప్పందాలు లేదా రిజిస్ట్రేషన్లు వారికి చెందిన వారసుల ద్వారా ఎవరేని మూడవ పార్టీకి కట్టబెట్టినట్లయితే లేదా ఆస్తిపై ఏవేని గోడలు లేదా గదులు నిర్మించినట్లయితే అట్టివి చెల్లవు మరియు న్యాయస్థానాలలో చట్టబద్ధంగా ఒప్పుకోలు కాబడవు మరియు చట్టపరమైన చర్యలు తీసుకొనబడును మరియు నా క్లయింటు తెలుపునది ఏమనగా పైన తెలుపబడిన ఆస్తికి సంబంధించి తన అనుమతి లేదా సంతకము లేకుండా ఏదేని మూడవ పార్టీకి సంబంధిత అధికారుల వద్ద ఐడిలీ/రిజిస్టరు లేదా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లయితే అట్టివి చెల్లుబాటు కావు. ఒకవేళ అట్లు జరిగినట్లయితే, ఆటుపిమ్మట నా క్లయింటు న్యాయస్థానాల ఎదుట సివిల్ మరియు క్రిమినల్ దావాలను వేయగలరు.

తేది: 11.04.2023

సం/- గంజి సాయి కుమార్
న్యాయవాది: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు
ఇం.నెం.12-13-372, వీధి నెం.2, తార్నాక, సికింద్రాబాద్-17,
ఫోన్: 9963431448/9951735889

**PUBLIC NOTICE**

Know all men by these present that my clients **Sri. KOORAPATI CHATRA PATHI SHIVAJI RAJU, S/o K.E. SRINIVASA RAJU,** aged about 30 years, Occ: Business, R/o Plot No.11-3-362/7, Srinivas Nagar, Near Old Government School, Warasi Guda, Secunderabad, Hyderabad, T.S. Aadhaar No.3169 6326 7410, I am the Original Owner and Possessor of Open Plot No.1 East Part, admeasuring 200 Sq.yards, in survey No.407 and 412, through the Sale Deed Vide Document No.7080/2007, dated: 04.06.2007 and 1) Link Doct.No. 25179/2006, dated: 15.11.2006, 2) Link Doct.No.8251/2003, dated: 16.09.2003, Situated at Pasumamla Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, the said property bounded as North: Kuntllor to Pasumama Road, South: Plot No.10, East: 30' Wide Road, West: Plot No.1 West Part, the above said original Documents was misplaced at Hayathnagar Near Sub Register Office, Hayath nagar on **20.03.2023.** So anybody found this documents please handed over the same the below mentioned contact number. I for which act I would be ever grateful.

**Sd/- AKKI SHEKAR**
**Advocate**
H.No.4-8-17/Plot No.45, Hayathnagar (V) & (M), Near Sub-Register Office,
**Cell No.9866211402, 7981083815**

**IN THE BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-I**
**IIIrd Floor, Triveni Complex (Palace Heights), Abids, Hyderabad-500001**
**O.A.No. 1008/2022**

Between:
**M/s Canara Bank,** M.G. Road Branch, Ranigunj, Secunderabad, Represented by its Senior Manager & GPA Holder. **...Applicant**

Vs

**M/s SIRIMORE FEEDS PVT LTD AND 3 OTHERS. ...Defendants**

To,

1) **M/s Sirimore Feeds Pvt Ltd,** Survey No.686/A Part H.No.15-6, Dundigal Village, Qutbullapur Mandal, Gagilapure, Ranga Reddy District, Hyderabad, Telangana. **...Defendant No.1**
2) **Sri Sunny Krishna Pilli,** H.No. 8-3-225/A/84, Ground Floor, Yadagiri nagar, Khairatabad, Hyderabad-500045, T.S. **...Defendant No.2**
3) **Sri Suresh Kumar Tulabandu,** H.No. 41-7G, BC Road, Perala Centre, Perala, Cheerala, Prakasam District, Andhra Pradesh-523157. **...Defendant No.3**
4) **Sri Desanoor Seshasayana Reddy,** H.No.48-165, Ram Reddy Nagar, Chintal, Quthbullapur, Ranga Reddy 500054, Telangana. **...Defendant No.4**

Please take notice that the above O.A. No.1008 of 2022 has been filed by the Applicant Bank against No.1,2,3, and 4 of you for Recovery of Rs.2,46,30,879.43 (Working Capital/OD/OCC Loan Rs.1,70,75,794.32 + Term Loan/MSME Rs.27,91,038.70 + Term Loan/GECL Rs.39,73,215.16 + Term Loan/FITL Rs.7,990,831.25), together with future interest and Costs, on the file of the Honorable Debts Recovery Tribunal-II, Hyderabad, 1st Floor, Triveni Complex (Palace Heights), Abids, Hyderabad-500001, T.S. The said O.A.No.1008 of 2022 has been posted on 26.05.2023, at 10.30 a.m. for your apperance before the Registrar of the Honorable Tribunal, either in person or through an Advocate. If you fail to attend the Tribunal before the Registrar on the said date and time, the matter will be decided on merits, in your absence.

*(By order of the Honorable Registrar, Debts Recovery Tribunal-II, Hyderabad)*

**Sd/- G. RAM REDDY,** B.Com, LL.M,
**Panel Advocate For Canara Bank,**
Room Nos.6 & 7, IInd Floor, Twin City, Market Complex, M.J.Road, Hyderabad-500001. T.S. **Cell No.8985604546.**

## పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



శివారెడ్డిపేట్ ప్రభుత్వ పాఠశాలలోని పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న పోలీసు బందోబస్తును పరిశీలించారు. బందోబస్తులో ఉన్న సిబ్బంది వద్ద తన ఫోనును డిపాజిట్ చేసి పరీక్ష కేంద్రం ఆవరణను తిరిగి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీసు అధికారులను సూచించారు. పరీక్ష కేంద్రం పరిసరాల్లో జిరాక్సు తెరవనీయకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఉన్నతాధికారులు అమలు పరిచిన నిబంధనలు పోలీసు అధికారులు సిబ్బంది తప్పక అమలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట వికారాబాద్ డీఎస్పీ సత్యనారాయణ, పట్టణ సీఐ టంగుటూరి శ్రీను ఉన్నారు.

## రైతుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

-ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి



పిఏసిఎస్ సభ్యత్వ రైతులకు గోడ గడియారాలు పంపిణీ చేస్తున్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

**కుల్కచర్ల,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** రైతుల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వం ఉన్న రైతులకు చిర కానుకగా గోడ గడియారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని రైతులకు అండగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం ఆయన తెలిపారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు యాదవ్,బిఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి,ఎంపిటిసి సత్యమ్మ హరిశ్చందర్,జడ్పీటిసి రాం దాస్ నాయక్,తుల్సీరాం నాయక్ తదితర బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భానాపూర్‌లో శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయ నూతన నిర్మాణం

-రూ.2 లక్షల విరాళం అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్

**యాలాల ఏప్రిల్ 11 ,ప్రభాతవార్త :** యాలాల మండల పరిధిలోని భానాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయ నిర్మాణానికి తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్యా విఠల్‌నాయక్ మంగళవారం రూ.2 లక్షలు విరాళం అందజేశారు.గ్రామ సర్పంచు బాలీబాయి,గ్రామ పెద్దల,యువకుల అభ్యర్థన మేరకు విఠల్ నాయక్ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసినట్లు సర్పంచు తెలిపారు.ఈ సందర్భంగ విఠల్‌నాయక్ మాట్లాడుతూ తన స్వగ్రామంలోనిర్మాణం చేపడుతున్న ఆలయాల నిర్మాణంలో తనను భాగస్వాములుగా చేయడం ఎంతో అదృష్టమని అన్నారు.ఆలయాల అభివృద్ధికి తాను ముందుండి శాయశక్తులా తన వంతు సహాయం చేస్తానని తెలిపారు.తన సొంత గ్రామంలో గుడి నిర్మాణానికి డబ్బులు విరాలంగా ఇవ్వడం ఎంతో అదృష్టంగా భవిస్తున్నానని విఠల్‌పునరుద్ఘాటించారు.తాండూరు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో భానాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు హరిజన్ వెంకటప్ప,జెమలప్ప,రాములు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాలాల తై బజార్ వేలం పాట

-రూ.46100లకు దక్కించుకున్న మహమ్మద్ గౌస్



యాలాల తాయి బజార్ వేలం పాట నిర్వహిస్తున్న సర్పంచు తదితరులు

**యాలాల ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** యాలాల గ్రామ సర్పంచు సిద్రాల సులోచనాశ్రీనివాస్ ఆద్వర్యంలో మంగళవారం తాయి బజార్ వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన మహమ్మద్‌గౌస్ రూ.46,100లకు వేలం పాట పాడి దక్కించుకున్నాడు.ప్రతి సంవత్సరం తైబజార్ వేలం పాటలో రూ.45000లకు దక్కించుకోగా ఈ ఏడాది రూ.1100 వందలు వేలం పాటలో అధికంగా పెరిగి దక్కించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాలాల మాజీ జడ్పీటిసి సభ్యులు సిద్రాల శ్రీనివాస్,ఎంపిఒ,గ్రామ కార్యదర్శి అంజయ్యగౌడు,ఉప సర్పంచు శ్రీనివాస్‌గొల్ల,వార్డు సభ్యులు దుర్కి శివకుమార్, యాదప్ప,మొలానాబి, బసప్ప, నాయకులు అన్నారం రాజు,శేఖర్,బాస్కరాచారీ,రాపోలు రాములు,లాలూ,బాబుమియా,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ కళాకారునికి తిరుపతిలో ఘన సన్మానం

**కొత్తూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కవి రచయిత రిటైర్డ్ ఉపాధ్యాయుడు నరసింహాగౌడ్‌కి తిరుపతి మహతి ఆడిటోరియంలో అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీశ్రీ క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ సాహితీ బ్రహ్మోత్సవాల కవితా సమ్మేళనంలో ఘనంగా సత్కారించారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తిమండ ప్రతాప్, ఇతర ప్రముఖ కళాకారులు పాల్గొన్నారు.



రచయిత నరసింహ్మా గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



పూలేకు నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



నాగారం గ్రామపంచాయతీలో జ్యోతిరావు పూలేకు నివాలులర్పిస్తున్న దృశ్యం



మహాత్మా జ్యోతి బాపూలే చిత్రపటానికి నివాళలు అర్పిస్తున్న మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, బిఆర్ఎస్ నాయకులు



పూడూరు మండలం అంగడి చిట్టంపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న ఎంపిపి మల్లేశం తదితరులు

**వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మహాత్మా జ్యోతిరావుపూలే నవతరానికి ఆదర్శప్రాయుడని వారి ఆశయాలు నేటికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సంద ర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పూలే గారి చిత్రపటా నికి పోలీసు అధికారులతో కలిసి ఎస్పి పూలమాలలు వేసి నివాళర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....దేశం గర్వించే గొప్ప మహనీ యుల్లో పూలే ఒకరన్నారు.అణగారిని వర్గాల విద్యాభివృద్ధి కోసం పోరాడిని గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు.రానున్న తరాలకు పూలే ,సావిత్రి బాయిల జీవితం స్పూర్తినిస్తుందని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిటిసి అద నపు ఎస్పీ మురళీధర్,ఏఓ వసుందర, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ తిరుపతి రాజు,డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ,ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రావు,ఆర్ఐలు రత్నం,సూరపు నాయుడు,ఎస్ఐ, డిపిఒ,సిబ్బంది,పాల్గొన్నారు.

**ధారూర్ మండలంలో**

**ధారూర్ ఏప్రిల్11,ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నాగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సూరిబాబు పూలమాలతో నివాళుర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...పూలే సామాజిక సేవలు స్మరించుకుని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హరి ప్రసాద్ గౌడ్,కారోబార్, ఎన్.ఆనంద్,సన్‌ఫైన్ స్కూల్ కరస్పాండెంట్ జె.బాలయ్య, వీరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ప్రజలు,గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

**కోట్‌పల్లి మండలంలో**

**కోట్‌పల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పట్టానికి నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉప్పరి మహేందర్ మాట్లాడుతూ... సామాజిక తత్వవేత్తగా సంఘ సంస్కరణలు చేసి పీడిత,బాధిత వర్గాలు అభివృద్ధి చెందాలని అయన ఆకాంక్షించారని వారు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్తా, ఉపాధ్యక్షులు మోసిన్, ప్రధాన కార్యదర్శి సుశీల్‌కుమార్,అనిల్‌కుమార్, దినేష్ కుమార్,నర్సింలు,ఇస్మాయిల్,శ్రీశైలం,అన్నాసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ,బుగ్గాపురం నర్సింలుగౌడ్,సమృద్ధి, శివకుమార్,సత్తయ్య, ఉదయ్ కుమార్,చిన్న, సునీల్,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

**మోత్కుపల్లి గ్రామంలో :** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో మంగళవారం నాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పట్టానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి అనంత్ రాజారెడ్డి మాట్లాడుతూ...మహాత్మా జ్యోతి బాపూలే భవిష్యత్తు తరాలకు స్పూర్తి ప్రధాత అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు సురేష్, ఉపాధిహామి టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మయ్య,డీలర్ రాములు,కారబార్ అశోక్, గ్రామస్థులు సూడే రంగారెడ్డి,తదితరులు పాల్గోన్నారు,

**పూడూరు మండలంలో**

**పూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** సంఘసంస్కర్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీరావ్‌పూలే ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని ఎంపిపి పూడుగుర్తి మల్లేశం పేర్కొన్నారు.మహాత్మా జ్యోతీరావ్‌పూలే 196వ జయంతీ సందర్భంగా మంగళవారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టపల్లి గ్రామంలో జ్యోతీరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మేఘమాల,సర్పంచ్ జయమ్మదాస్,పూడూరు గ్రామ ఉప సర్పంచ్ టి రాజేందర్,మండల స.హ చట్టం కన్వీనర్ దేవనోనిగూడెం వెంకటయ్య,మాజీ సర్పంచ్ నవీన్,వివిధ పార్టీల నాయకులు బి.విఠలయ్య,రవి, యాదవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్‌లో...**

**కొడంగల్,ఏప్రిల్ 11ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను మంగళవారం కొడంగల్ లో ఘనంగా నిర్వహించారు.జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతు జ్యోతిరావ్‌పూలే గొప్ప సంఘసంస్కర్త అంటూ ఆయన సేవలను కొనియాడారు.అలాగే అంబేద్కర్ యువజన సంఘం, సీఐటీయూ,బీఎస్పీ పార్టీల అద్వర్యంలో వేర్వేరుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు.స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అద్యక్షులు యు.రమేష్‌బాబు అద్వర్యంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమన్నారు.అలాగే స్థానిక జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ శంకర్‌బాబు,నవీన ఆదర్శ పాఠశాలల్లో పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజ్‌లు జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుకున్నారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షులు బుస్స చంద్రయ్య,బీఎస్పీ తాలూకా అద్యక్షులు నర్మదాకిష్టప్ప,డివిఎంసి మెంబర్ కె.దస్తప్ప, కళాకారులు బాలు, జగన్మోహన్,సాయిలు,సాయికుమార్ ,అంజి,చంద్రప్ప తదితర లు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని యంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ స్వామిదాసు, ఎంఎస్‌ఎప్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహనుభావుడు జ్యోతిబాపూలే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీపీసిసి రాష్ట్ర కన్వీనర్ యండి రియాజ్,నాయకులు వెంకట్‌చ అజయ్, క్రిష్ణ, ప్రవీన్, మల్లప్ప, బీసీ నాయకులు అంజి, బి.నర్సిములు, వెంకట్‌శ్రీను, బాబు, ముజీబ్, శేఖర్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

**కుల్కచర్ల మండలంలో**

**కుల్కచర్ల ఎప్రిల్ 11,ప్రభాతవార్త;** బడుగు బటహీన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన దార్శనికుడు జోతిరావు పూలే అని కుల్కచర్ల ముదిరాజ్ సంఘం మండల అద్యక్షుడు చెలిమిల్ల చంద్రలింగం,గ్రామ కమిటి అద్యక్షుడు నీరటి కర్ణ తెలిపారు.మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రదాన చౌరస్థాలో ఒబిసి మోర్చా మండల అద్యక్షుడు గుడల వెంకటేష్ ఆద్వర్యంలో పూలే విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు చాపలగూడెం సర్పంచ్ గండి లక్షణ్, గ్రామ కమిటి అద్యక్షుడు చిట్టెల రాములు,గ్రామ కార్యదర్శి పగిడాల రాములు,చాపల పెంటయ్య,మత్స్యకార సంఘం అద్యక్షుడు కాటన్‌పల్లి ఆంజనేయులు,ఎంపిటిసి ఆనందం, తదితర ముదిరాజ్ సంగం నాయకులు సభ్యులుపాల్గొన్నారు.

**బిజేపి ఆద్వర్యంలో :** కుల్కచర్ల బిజేపి ఆద్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లద్‌రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు.ఈ సందర్భంగా పూలే తన జీవిత కాలంలో నిరుపేదలను,మహిళలను విద్యావంతులు చేయడానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రదాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్యగౌడ్,మాజి సర్పంచ్ జానకిరామ్ చౌహన్,గ్రామ కార్యదర్శి పంతుల శివ,సంఘెం శ్రీనివాస్,కిసాన్‌మోర్చా నీరటి కర్ణయ్య,ఒబిసి మోర్చా మండల అద్యక్షుడు గుడల వెంకటేష్,సోషల్ మీడియా బైరం నరేష్ తదితర బిజేపి నాయకులు పాల్గొన్నారు.

**యాలాల మండలంలో**

**యాలాల ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** అణగారిన వర్గాల కోసం జీవితాన్నే ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని యాలాల సర్పంచు సిద్రాల సులోచనశ్రీనివాస్ కొనియాడారు.మంగళవారం జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని యాలాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి సర్పంచు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు సిద్రాల శ్రీనివాస్,ఉప సర్పంచు గొల్ల శ్రీనివాస్,వార్డు మెంబర్లు శివకుమార్, యాదప్ప, నాయకులు కమ్మరి శేఖర్,రాజు, రాములు, ప్రభు,లాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్



జ్యోతిరావు పూలే విగ్రహనికి నివాళులు అర్పిస్తున్న కుల్కచర్ల మండల ముదిరాజ్ సంఘం నాయకులు



జ్యోతిరావుపూలేకు నివాళులర్పిస్తున్న సర్పంచు సిద్రాల సులోచన శ్రీనివాస్

**ఎమ్మార్పీఎస్,బహుజన సోషలిస్ట్ పార్టీ ఆద్వర్యంలో**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఎమ్మార్పీఎస్,మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులుమహేందర్,నర్సిములు పేర్కొన్నారు.మంగలవారం జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని యాలాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో నాయకులు అశోక్,రాజునాయక్, నర్సింలు,మురళీ,శ్రీనివాస్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**దోమ మండలంలో**

**దోమ.ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండల పరిదిలోని ఆయా గ్రామాలలో మహత్మజ్యోతిరావుపులే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిపారు.దిర్సంపల్లి, పాలెపల్లి, దోమ,అన్ని గ్రామపంచాయతీ,ప్రభుత్వ కార్యాలయాల్లో జ్యోతిరావుపులే పోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దిర్సంపల్లి బిజెపి నాయకులు శేరిరాంరెడ్డి, మేకలయాదయ్య,అజయ్‌రెడ్డి,మల్లేశం,యాదగిరి,పండరినాథ్, పాల్గోనగా,పాలెపల్లిలో సర్పంచ్ యశోదతిరుపతి, ఎంపిటిసి విజయ,పంచాయతీ కార్యదర్శి సంతోసిని,నాయకులు తిరుపతిసాగర్,వెంకటయ్య,దోమలో సర్పంచ్ రాజిరెడ్డి,కార్యదర్శి చంద్రశేఖర్,వార్డు మెంబర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిపై ఆరోపణలు

-విలేకరుల సమావేశంలో ఎంపిపి మల్లేశం,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేందర్

**పూడూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :**

రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎంపిపి పూడుగుర్తి మల్లేశం,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి రాజేందర్‌లు పేర్కొన్నారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామ సమీపంలోగల అజీం వ్యవసాయ క్షేత్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచ్చలేని నాయకులుగా ఉన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,ఎండి అజీమొద్దీన్‌ల రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు ఆడుతున్న నాటకంలో భాగంగానే దళిత యువకుడు నవీన్‌కుమార్‌ను పావుగా వాడుకుంటున్నారని ఆరోపించారు.చెన్‌గోముల్ గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 346లోని (4.00) విస్తీర్ణపు భూమిని పట్టాదార్లు కమాల శ్రీశైలం,కమాల సోమలింగం వద్ద ఇదే గ్రామానికి చెందిన అజారుద్దీన్ 2016 సంవత్సరంలో కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకొని భూమిని కబ్జాతీసుకున్నారని వివరించారు.అయితే ఇట్టి భూమి ఆన్‌లైన్‌లో లేకపోవడంతో రిజిస్ట్రేషన్ చేసుకోలేదని తెలిపారు.ఆన్‌లైన్ నమోదుకోసం ప్రయత్నిస్తుండగా కరోనా రావడంతో ఆలస్యమైందన్నారు.2002లో ఆన్‌లైన్‌లో నమోదు చేయించిన వెంటనే పట్టాదార్లు అగ్రిమెంట్ చేసుకున్న అజారుద్దీన్‌కు తెలియకుండ సంగారెడ్డికి చెందిన గడీల శ్రీనివాస్‌కు అమ్మగా,కబ్జాకోసం రావడంతో ఇరువర్గాలవారు గొడవపడి కోర్టును ఆశ్రయించారని వివరించారు.కోర్టులో ఉన్న భూమిని గడీల శ్రీనివాస్ సుమారు రెండు నెలలకింద నవీన్‌కుమార్‌కు అమ్మడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కుట్రదారులు పన్నిన పన్నాగంలో భాగమే నవీన్‌కుమార్‌పై దాడి చేసినట్లు సృష్టించారన్నారు.ఇట్టి భూమి విషయంలో మరోవర్గానికి చెందిన వారు ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని ఆశ్రయిస్తే సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించడం తప్పా ? అని ప్రశ్నించారు.అగ్రిమెంట్ చేసుకున్న అజారుద్దీన్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గొడవకు తమకు ఎలాంటి సంబంధంలేదని,నవీన్‌కుమార్ అనే వ్యక్తి తన అనుచరులతో కబ్జాకోసం రావడంతో తనవద్ద పనిచేసే వ్యక్తి వెళ్లి చూడగా లేనిపోని హంగామా సృష్టించి,వారి బైక్‌ను వారే కాల్చేసుకొని తమపై నెట్టుతున్నారని వివరించారు.తాము నవీన్ వర్గీయులపై రాడ్లతో,ట్రాక్టర్‌తో దాడి చేశామన్నది అవాస్తవమని అన్నారు.అదేరోజు పోలీస్‌స్టేషన్‌లో చేసిన పిర్యాదులో తాము బైక్‌ను కాల్చినట్లు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు.ఈ వివాదం కోర్టులో ఉన్నందున న్యాస్థానం తీర్పుమేరకు నడుచుకుంటామని వివరించారు.అంతగిరిపల్లి రవి మాట్లాడుతూ తమ కుటుంబానికి వంశపారంపర్యంగా వచ్చిన (2.18) గుంటల భూమిని నవీన్ కుమార్‌అనే వ్యక్తిఆక్రమించేందుకు ప్రయత్నించి తమపై ఎస్‌సి.ఎస్‌టి కేసును పెటించారని ఆదేధన చెందారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు బి రవి,ధను, రాయిస్‌ఖాన్,కె సత్యయ్య,పి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



పూడూరు మండలం చెన్‌గోముల్ ఫాంహౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి మల్లేశం.రాజేందర్ తదితరులు

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు... ప్రజలకు శ్రీరామ రక్ష

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



ఎమ్మెల్యే సమాక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామ రక్షగా నిలుస్తున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామానికి చెందిన వల్కె శ్రీకాంత్ , అతని అనుచరులతో కలిసి మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమాక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన శ్రీకాంత్, తదితరులను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు ఎంతో మంది పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించడానికి ముఖ్యమంత్రి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో వల్కె శ్రీకాంత్ యాదవ్, నర్సింలుయాదవ్, చిన్నారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బల్వంత్‌యాదవ్, రవి, శ్రీనివాస్ యాదవ్, సిరిగిరి వెంకటేష్, సిరిగిరి మురళీ, మదన్, వంశీ యాదవ్, వెంకటేష్‌యాదవ్, శేఖర్ యాదవ్, హరీష్ యాదవ్, శివయాదవ్, భాస్కర్‌యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ లైన్ అధికారిని నిలదీసిన విద్యార్థినీలు

- అసభ్యకర ప్రవర్తనలు అంత కామన్ అంటున్న అధికారి
- గతంలో ఫిర్యాదు చేసిన పట్టించుకొలేదు

**బషీరాబాద్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:**

అసభ్యకర ప్రవర్తనలు అంత కామాన్ అవేమి పట్టించుకోవద్దంటున్నా చైల్డ్‌లైన్ అధికారి.బషీరాబాద్ మండల కేంద్రంలోని బిసి బాలికల హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్న శశిరేఖ భర్త సపావత్ రవి,ఆమె తమ్ముడు దినేష్, జగదీష్ లు హాస్టల్ లోకి వచ్చి విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండటంతో గతంలో ఈ విషయంపై బషీరాబాద్ చైల్డ్ లైన్ అధికారి హన్మంత్ రెడ్డికి విద్యార్థులు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పైగా ఇదంతా కామన్ అనడంతో బాలికలు అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం నాడు బషీరాబాద్ డిప్యూటీ తహశీల్దార్ వీరేష్ బాబు,చైల్డ్ లైన్ అధికారి కలిసి బిసి హాస్టల్ ను సందర్శించారు.ఈ క్రమంలో విద్యార్థులు తమ గోడును డిటీ ముందు వివరిస్తూ కంటతడి పెట్టారు.వార్డెన్ భర్తతో పాటు ఆమె తమ్ముళ్లు హాస్టల్ లోకి వచ్చి అసభ్యకరంగా ప్రవర్తిస్తుండటంపై ఫిర్యాదు చేసిన వెంబడే చైల్డ్ లైన్ అధికారి స్పందించి ఉంటే బాగుండెదని బాలికలు అన్నారు.చిన్న విషయాన్ని పెద్దగా ఎందుకు చేస్తున్నారు అంటూ అధికారి బాలికలను బెదిరించే ప్రయత్నం చేశారని మీడియా ముందు వాపోయారు. దీంతో మాట మార్చిన అధికారి నేను అలా అనలేదని ఎల్లాప్పుడూ బాధితుల పక్షాన ఉంటానని బుకాయించారు.

## కనీస వసతులు కల్పించాలి

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 11,(ప్రభాతవార్త):** ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలని సీపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కూలీలకు కనీస వసతులైన నీడ, మంచినీరు సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. ప్రభుత్వం ఉపాధిహామీ కూలీల పనిదినాలు 200లకు పెంచి రోజుకు రూ.600కూలీ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి మండల కార్యదర్శి చెన్నయ్య, మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## ధారుర్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



**ధారుర్ ఏప్రిల్11,ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలను ముట్టడి చేపట్టాలని పిలుపునివ్వడంతో మంగళవారం ధారుర్ మండలంలోని కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు అశోక్ మాట్లాడుతూ....బెదిరింపులకు,అరెస్టులకు కాంగ్రెస్ నాయకులు ఎప్పుడు లొంగరన్నారు.సిఎం కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వివరించారు.నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మందస్తుగా నాయకులను అరెస్టు చేసినట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

**కొడంగల్‌లో.....**

**కొడంగల్,ఏప్రిల్ 11ప్రభాతవార్త :** టీఎస్పీఎస్సీ గ్రూప్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలంటూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి యత్నించిన యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపు మేరకు మంగళవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,తార్యానాయక్ తదితరులు ఎమ్మెల్యే క్యాంపు ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్నారనే సమాచారం మేరకు ముందస్తుగానే వారిని అరెస్టు చేసిన పోలీసులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ ఒదర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతు టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై సిబిఐచే సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తట్టేపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

-బిజేపి జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్ కుమార్

**పెద్దేముల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, చిన్న మండలాలు -రాష్ట్రాలతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి రమేష్ కుమార్ అన్నారు. పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి చౌరాస్తాలో తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయాలని మండల సాధన సమితి సభ్యులు చేపట్టిన రిలే నిరాహర దీక్షకు బిజేపి నాయకులు మంగళవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పెద్దేముల్ మండలంలో రెవిన్యూలో కీలకపాత్ర తట్టెపల్లిదే అయిన ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడంలేదని అన్నారు. మండల కేంద్రానికి వెళ్ళి ప్రజలు తమ గోడును చెప్పుకోవాలన్నా రెండు ఆటోలు, రెండు బస్సులు మారవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తట్టెపల్లి పరిసరాలలో అత్యధిక ఖనిజ సంపదలు, ఆహార వాణిజ్య పంటల ఉత్పత్తిలో ముందు వరుసలో ఉన్న తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయడంలో ఆలస్యమెందుకని ప్రశ్నించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తట్టెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు రిలే నిరాహర దీక్షకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి పార్టీ అధ్యక్షులు సందీప్, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సాహు శ్రీలత, బంటారం భద్రేశ్వర్, మహేష్, ప్రహ్లద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహర దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బిజేపి నాయకులు